నమస్తే తెలంగాణ
Namasthe Telangana

[www.website.com] P.N. 11 Hyderabad 21-Nov-18



సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: సీనియర్ సిటిజన్ల జీవన విధానంపై దేశంలోనే మొట్ట మొదటి ప్రదర్శనను నిర్వహించడానికి కేడబ్ల్యూ కాన్ఫరెన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, షోమెక్స్ ప్రొడక్షన్స్ ఎంతో గర్వంగా ఉన్నాయి. ఉన్ముక్త్ అంటే 'సులువుగా కరిగిపోయే' లేదా 'పరిమితులు లేని' అనే అర్థాలున్నాయి. ప్రతి దశలో జీవితం ఎలా ఉండాలి? ఎలా సాగాలి? జీవితం ఎలా నమ్మకంతో కూడుకొని ఉండాలి? అనేలా పూర్వపర స్థితిగతులను మమేకం చేస్తూ 'ఉన్ముక్త్ ఫెస్టివల్' మనకు ఎన్నో అనుభూతులను కలిగించేందుకు మహా నగరాని(హైటెక్స్) కి డిసెంబర్ మాసం 15, 16 తేదీలలో వచ్చేస్తోంది. మెర్క్యూరీ హోటల్ లో మంగళవారం మధ్యాహ్నం నిర్వహించిన మీడియా సమావేశంలో 'ఉన్ముక్త్ ఫెస్టివల్' నిర్వాహకులు మాట్లాడి పలు రకాల విషయాలను ఆవిష్కరించారు.